## విద్యుత్ సరఫరాకు నేడు అంతరాయం

కురవి, ఫిబ్రవరి 19 : మార్చి 8న మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా కురవి వీరభద్రస్వామి కల్యాణ మ హోత్సవాన్ని పురస్కరించుకొని కురవిలోని 11 కేవీ లైన్‌పై చెట్లను తొలగించే పనులు చేపడుతున్నామని, నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు విద్యుత్ ఏఈ బీ శారద తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని, వినియోగదారులు సహకరించాలన్నారు.

## గెస్ట్ లెక్చరర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

కేసముద్రం, ఫిబ్రవరి 19 : హైకోర్టు తీర్పు మేరకు రాష్ట్రంలోని 405 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో గెస్ట్ లెక్చరర్లుగా పని చేస్తున్న 1654 మందికి ఉద్యోగ భద్రత కల్పించాలని సంఘం జిల్లా అధ్యక్షుడు గడ్డం రాజశేఖర్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో కోరారు. పదేళ్ల నుంచి ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. తక్కువ వేతనంతో పని చేస్తున్నప్పటికీ ఉద్యోగ భద్రత లేక గెస్ట్ లెక్చరర్లు ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. వెంటనే తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు.

**ప్రకటన**

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం బ్రాంచ్–2** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **కోట మాధవి,** W/o : **సురేష్, వయస్సు :** 31సం||లు, **వృత్తి :** గృహిణి, **నివాసం :** ఇ.నెం. 3–36, దంపకంబజార్, గార్ల, గార్ల మండలం, మహబూబాబాద్ జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

**షెడ్యూలు ఆస్తి :** గ్రామపంచాయితి అబ్బాయిపాలెం, మండలం, మండల పరిషత్తు మరిపెడ, రెవిన్యూ జిల్లా, మహబూబాబాద్ జిల్లా రిజిస్ట్రారు వరంగల్, సబ్ రిజిస్ట్రారు మహబూబాబాద్ వారి పరిధిలో గల అబ్బాయిపాలెం రెవిన్యూ గ్రామములోని సర్వే నెం. 289/A/అ (పాత సర్వే నెం. 289/A) మింజుమలే ప్లాట్ నెం. 92లోని ఖాళీ స్థలము విస్తీర్ణం : 133.33 చ||గ||లు, సమము : 111.48 చ||మీ|| సదరు స్థలములో ఎలాంటి నిర్మాణములు లేవు. **డాక్యుమెంట్ నెం. 3854/2020** గల అట్టి ఆస్తికి హద్దులు : **తూర్పు:** ప్లాట్ నెం. 109, **పడమర :** 25 ఫీట్ల వెడల్పు రోడ్డు, **ఉత్తరం :** ప్లాట్ నెం. 93, **దక్షిణం :** ప్లాట్ నెం. 91.

**జి.హరేందర్ రెడ్డి**
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

**ప్రకటన**

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మరిపెడ బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **జినక ఉప్పలమ్మ,** W/o : **జినక జంపయ్య, వయస్సు :** 42సం||లు, **వృత్తి :** కిరాణం వ్యాపారి, **నివాసం :** అబ్బాయిపాలెం, మండలం : మరిపెడ, మహబూబాబాద్ జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

**షెడ్యూలు ఆస్తి :** గ్రామ పంచాయితి అబ్బాయిపాలెం, మండలం, మండల పరిషత్తు మరిపెడ, జిల్లా మరియు జిల్లా పరిషత్ మహబూబాబాద్, జిల్లా రిజిస్ట్రారు వరంగల్, సబ్ రిజిస్ట్రారు మహబూబాబాద్ వారి పరిధిలో గల అబ్బాయిపాలెం గ్రామ పంచాయితి డోర్ నెం. 2–101/4కి సంబంధించిన R.C.C. కప్పు గల గృహ నిర్మిత విస్తీర్ణం : 276.11 చ||ఫీట్లు, A.C. Sheet కప్పు గల గృహ నిర్మిత విస్తీర్ణం : 221.37 చ||ఫీట్లు, గృహముతో సహా మొత్తం స్థల విస్తీర్ణం : 244.77 చ||గ||లు, సమము : 204.62 చ||మీ||లు, **డాక్యుమెంట్ నెం. 13561/2023** గల అట్టి ఆస్తికి హద్దులు : **తూర్పు:** జినక రామచంద్రయ్య గృహము, **పడమర :** రోడ్డు, **ఉత్తరం :** జినక రాంమూర్తి గృహము, **దక్షిణం :** రోడ్డు.

**దండా సుధాకర్ రావు,** అడ్వకేట్, ఖమ్మం.
**సెల్ : 9399311809**

**నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్**

**REAL ESTATE**

**PLOT FOR SALE**



★మీ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు 2 వేలకు 1గజం భూమి, యాదగిరిగుట్ట దగ్గర @ ఆలేరు, జీడికల్లు రామాలయ, ప్రసిద్ధ శివాలయం దగ్గర్లో, స్పాట్ రిజి. 100% వాస్తు. Cont: 9030769178.
NTW-323015

★ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మంజూరు నగర్‌లో KTK–8 ఇంక్లైన్ రోడ్డుకు 450 చ.గ.ల కమర్షియల్ ప్లాట్ అమ్మబడును. ఆసక్తి గల వారు సంప్ర. సెల్ నెం. 7815846353.
NTW-321425

★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య, మౌంట్ ఒపేర, గ్రీన్ సిటీ, సుచిరిండియాలో ప్లాట్లు కొనబడును. నో Brokrs. 9553973999 / 6303049720.
NT-313892

**CHANGE OF NAME**

★I, **MIRZA AKBARULLA BAIG** (New Name), previously called **AKBARULLA BAIG** (Old Name), and R/o. H.No. 2-7-837, Alipura, Subedari, Hanumakonda City & Dist., T.S., for all purposes.
NTW-00

**CHANGE OF NAME**

★I, **AKINEPALLY RAJUKUMAR** (New Name), previously called **AKINAPELLY RAJAKUMAR** (Old Name), and R/o. H.No. 1-51/2/A, Mariyapuram, Ookal Haveli, Geesugonda Mandal, Warangal Dist.-506330, T.S., for all purposes.
NTW-00

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్**

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
|---|---|
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |


JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

# ముస్తాబైన నందిమేడారం

- 21 నుంచి వనదేవతల జాతర
- మూడు జిల్లాల నుంచి లక్ష మందికిపైగా భక్తులు రాక
- ఏర్పాట్లు పూర్తిచేసిన అధికారులు



జాతరకు ముస్తాబైన నంది మేడారం ఆలయం



బయ్యారం, ఫిబ్రవరి 19: సమ్మక్క–సారలమ్మ జాతర కోసం బయ్యారం మండలం నామాలపాడులోని నందిమేడారం ఆలయం ముస్తాబైంది. ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. రెండేళ్లకోసారి మేడారంలో జాతర సమయంలో ఇక్కడ కూడా జాతర జరపడం ఆనవాయితీగా వస్తున్నది. రేపటి నుంచి మూడు రోజులపాటు అంగరంగవైభవంగా జాతర జరుగనున్నది. మూడురోజుల పాటు జరిగే జాతరకు మహబూబాబాద్, భద్రాద్రికొత్తగూడెం, ఖమ్మం జిల్లాల నుంచి సుమారు లక్ష మంది వరకు భక్తులు రానుండడంతో ఆలయ నిర్వాహకులు పెద్దఎత్తున ఏర్పాట్లు చేశారు. పలువురు వ్యాపారులు వివిధ రకాల వ్యాపార సముదాయాలను ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శివపార్వతులు, వినాయక, ఆంజనేయస్వామి విగ్రహాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

**ప్రత్యేక ఆకర్షణగా పగిడిద్దరాజు కల్యాణం**

మూడు రోజులపాటు నిర్వహించే సమ్మక్క–సారలమ్మ జాతరలో పగిడిద్దరాజు కల్యాణం ప్రత్యేక ఆకర్షణగా నిలువనుంది. 21న సారలమ్మ 22న చిలుకలగుట్ట నుంచి సమ్మక్కను పూజారులు గద్దెలపైకి తీసుకొస్తారు. అదేరోజు రాత్రి సమ్మక్క, పగిడిద్దరాజుల కల్యాణాన్ని చూడ ముచ్చటగా జరిపిస్తారు. సమ్మక్క, పగిడిద్దరాజుల విగ్రహాలకు ఆదివాసీ సంప్రదాయ పద్ధతిలో ఆలయ పూజారి తుర్సం సాంబలక్ష్మి కల్యాణ తంతును జరిపిస్తారు. భక్తులు కల్యాణఘట్టాన్ని తిలకించి పులకించిపోతారు.



బస్టాండ్‌లో ప్రయాణికుడికి మందులు ఇస్తున్న వైద్యులు

## మేడారం ప్రయాణికులకు వైద్య సేవలు

మహబూబాబాద్, ఫిబ్రవరి 19: మహబూబాబాద్ నుంచి మేడారం వెళ్లే భక్తుల కోసం ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రత్యేక వైద్య సేవలు అందిస్తామని పట్టణ ఆరోగ్య విస్తరణాధికారి రామకృష్ణ తెలిపారు. సోమవారం నుంచి 25వ తేదీ వరకు ప్రత్యేక వైద్య సేవల కౌంటర్‌ను డిపో మేనేజర్ శివప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశామన్నారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ.. ప్రతి రోజూ ఉదయం 8 గంటల నుంచి 2 గంటల వరకు, 2 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు రెండు షిఫ్టుల్లో వైద్య సేవలందిస్తారని చెప్పారు. మహబూబాబాద్ నుంచి మేడారం వెళ్లే భక్తులందరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమ్య, సిస్టర్ అరుణ, ఆశ పద్మ పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలి : కలెక్టర్



ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్

మహబూబాబాద్, ఫిబ్రవరి 19 : ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన ప్రజల నుంచి నేరుగా వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలోని చెరువులు, కుంటల్లో అక్రమ కట్టడాలను తొలగించాలని తోట యాదగిరి, శ్రీను, గురుమూర్తి వినతి పత్రం అందజేశారు, ప్రజావాణిలో మొత్తం 84 వినతులు అందాయన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టొప్పో, డేవిడ్, జడ్పీ సీఈవో రమాదేవి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## క్రీడలతో స్నేహభావం పెంపు..



క్రీడాకారులకు షీల్డ్ అందిస్తున్న వీరభద్ర, సారక్క

గంగారం, ఫిబ్రవరి 19 : క్రీడలతోనే స్నేహభావం పెంపొందుతుందని వైస్ ఎంపీపీ మాడిగ వీరభద్ర, మాజీ సర్పంచ్ సారక్క అన్నారు. మండల కేంద్రంలోని రేపల్లెవాడ చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో పది మండలాల స్థాయి క్రికెట్ క్రీడలను నిర్వహించారు. బయ్యారం మండలం మొట్లతిమ్మాపురం, గంగారం మండలంలోని భూర్క వానిగుంపు జట్లు ఫైనల్‌లో హోరాహోరీగా తలపడ్డాయి. మొట్లతిమ్మాపురం జట్లు ప్రథమ, భూర్కవానిగుంపు జట్టు ద్వితీయ, వెంకమ్మగుంపు 3వ స్థానం, కొత్తగూడ జట్టు 4వ స్థానం దక్కించుకున్నాయి. గెలుపొందిన క్రీడాకారులకు మెమెంటోతోపాటు నగదు బహుమతులను ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూర్క యాదగిరి, మండల అధ్యక్షుడు సువర్ణపాక వెంకటరత్నం, క్రీడల నిర్వాహకులు చుంచ రంజిత్, సిద్ధబోయిన సందీప్, చింత వినోద్, ఈసం కృష్ణ, భూర్క ప్రదీప్, గ్రామ దొరలు ఈసం వెంకటయ్య, చింత రవి పాల్గొన్నారు.

## అయోధ్యపురంలో బయటపడ్డ నంది విగ్రహం

గూడూరు, ఫిబ్రవరి19 : మండలంలోని అయోధ్యపురం గ్రామంలో సోమవారం నంది విగ్రహం బయటపడింది. సోమవారం గ్రామస్తులు ఆలయ భూములను శుభ్రం చేస్తుండగా నంది విగ్రహం కనిపించడంతో దానిని బయటికి తీసి పూజలు చేశారు. గ్రామ పెద్ద బీరవెళ్లి భరత్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. గ్రామపెద్దలు, గ్రామ చరిత్ర ప్రకారం 13వ శతాబ్దంలో ఈ ప్రదేశంలో పురాతన శివాలయం ఉండేదని చెప్పడంతో చదును చేస్తుండగా నంది విగ్రహం బయట పడిందని తెలిపారు. దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ కవిత ఆలయ భూమి వద్దకు వచ్చి వివరాలు సేకరించినట్లు తెలిపారు. ఈ ప్రదేశంలో గ్రామస్తులు ఆలయం నిర్మించేందుకు సిద్ధమయ్యారని, దేవాదాయ, ధర్మాదాయ శాఖలో రిజిస్ట్రేషన్ చేసి, ఆలయ నిర్మాణానికి సహకరించాలని కోరగా, సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. గ్రామస్తులు ఉప్పలయ్య, జీ ఆగారెడ్డి, సాంబమూర్తి, తులసీరాం, ముక్తీశ్వర్, వెంకటేశ్వర్లు, గోపాల్, యాదగిరి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.





నంది విగ్రహాన్ని పరిశీలిస్తున్న దేవాదాయశాఖ అధికారి,(ఇన్‌సెట్) బయటపడిన విగ్రహం

## ఆర్టీసీ సేవలను వినియోగించుకోవాలి

**నర్సంపేట డీఎం ప్రసన్నలక్ష్మి**



మేడారం బస్ పాయింట్‌ను ప్రారంభిస్తున్న డీఎం ప్రసన్నలక్ష్మి

కొత్తగూడ, ఫిబ్రవరి 19: తెలంగాణ కుంభమేళా మేడారం సమ్మక్క– సారలమ్మ జాతర సందర్భంగా కొత్తగూడ, గంగారం మండల ప్రజలు ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని నర్సంపేట డిపో మేనేజర్ ప్రసన్నలక్ష్మి అన్నారు. మంత్రి సీతక్క ఆదేశాల మేరకు సోమవారం కొత్తగూడ మండల కేంద్రంలో మేడారం బస్సు సర్వీస్‌లను ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఈ నెల 21నుంచి జరిగే మేడారం సమ్మక్క– సారలమ్మ జాతరకు ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు తెలిపారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షితమని, ప్రతి ఒక్కరూ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పులుసం పుష్పలతాశ్రీనివాస్, ఎంపీపీ బానోత్ విజయారూప్ సింగ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వజ్జ సారయ్య, మేడారం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ సుంచ హైమావతీలక్ష్మి నారాయణ, యాప అశోక్, టీపీసీసీ సభ్యుడు చల్లా నారాయణరెడ్డి, జిల్లా కార్యదర్శి రూప్‌సింగ్, నాయకులు లావణ్య, వెంకన్న, మొగిలి, మాజీ సర్పంచ్ రణధీర్, టౌన్ అధ్యక్షుడు సమ్మయ్య, వెల్దండి వేణు, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## సమయ పాలన పాటించని వార్డెన్లపై చర్యలు తీసుకోవాలి



వినతిపత్రం అందజేస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

తొర్రూరు, ఫిబ్రవరి 19: సమయ పాలన పాటించని సంక్షేమ హాస్టళ్ల వార్డెన్లపై చర్యలు తీసుకోవాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు పట్ల మధు డిమాండ్ చేశారు. సోమవారం ఎస్‌ఎఫ్‌ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో ఏవో నారాయణ మూర్తికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వార్డెన్లు తమ ఇష్టారాజ్యంగా అటెండెన్స్ వేసుకుంటున్నారని, చాలా హాస్టళ్లల్లో మోనుచార్ట్‌ను పాటించడం లేదన్నారు. అలాంటి వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు సమంత్, నాయకులు చరణ్, మహేశ్, సోని, మహేశ్ పాల్గొన్నారు.

## ఒకరిపై కేసు నమోదు

నర్సింహులపేట, ఫిబ్రవరి 19: మండలంలోని పెద్దనాగారం స్టేజీ గ్రామ పంచాయతీ పరిధిలో జీపీ సిబ్బందిపై దాడి చేసిన వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు ఎస్సై సతీశ్ సోమవారం తెలిపారు. జీపీ సిబ్బంది కొమ్ము వెంకన్న మిషన్‌భగీరథ గేట్‌వాల్వ్ తిప్పి ఇంటికి వస్తుండగా జిల్లోజు నాగేంద్రాచారి ఇనుప రాడ్‌తో దాడి చేశాడు. వెంకన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## విద్యార్థులకు స్నాక్స్ పంపిణీ

నర్సింహులపేట, ఫిబ్రవరి 19: మండలంలోని మోడల్‌స్కూల్‌లో 10వ తరగతి విద్యార్థులకు సోమవారం పడమటిగూడెం గ్రామానికి చెందిన ఇర్రి లింగారెడ్డి స్నాక్స్ అందించారు. ప్రత్యేక తరగతులకు హాజరవుతున్న విద్యార్థులకు ఉదయం, సాయంత్రం అల్పాహారం కోసం రూ.4 వేల విలువైన స్నాక్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆనందబాబు, యాదగిరి, సతీశ్, యాకన్న, అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శివాజీ గొప్ప పోరాట యోధుడు

తొర్రూరు, ఫిబ్రవరి 19: ఛత్రపతి శివాజీ గొప్ప పోరాట యోధుడని బీజేపీ పాలకుర్తి నియోకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ అన్నారు. శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా సోమవారం డివిజన్ కేంద్రంలోని ఆర్యభట్ట హైస్కూల్ ఆవరణలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ తొర్రూరు అధ్యక్షుడు పల్లె కుమార్, జిల్లా అధికార ప్రతినిధి, కౌన్సిలర్ శంకర్ పాల్గొన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బానోత్ రెడ్డి, కళాశాల అకాడమిక్ కో ఆర్డినేటర్ డీ సునీత, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రోహిణి తదితరులు పాల్గొన్నారు.

**ఘనంగా శివాజీ జయంతి**

డోర్నకల్: ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను భారత యాదవ సమితి ఆధ్వర్యంలో సోమవారం డోర్నకల్ అశోక్ భవనం వద్ద ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షుడు దాసరి నగేశ్ శివాజీ చిత్రపటానికి పూలమాల వేసి మాట్లాడారు. యాదవులు ఐక్యంగా ఉండి తమ హక్కుల కోసం పోరాడాలన్నారు. అనంతరం భారత యాదవ సమితి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎల్లావుల హరికృష్ణ యాదవ్, యూత్ కన్వీనర్ దాసరి నానియాదవ్, మండల అధ్యక్షుడు దాసరి మహేశ్, మహిళా అధ్యక్షురాలు గంటా ప్రవీణ, జేవీఆర్, పచ్చిపాల రాంబాబు, నరేశ్, పెంటయ్య పాల్గొన్నారు.

**వీరశివాజీ యువతకు ఆదర్శం**

గూడూరు : వీరత్వానికి, దేశ భక్తికి ప్రతీక, యువతకు శివాజీ మహారాజ్ ఆదర్శమని ఆర్‌ఎస్‌ఎస్ ప్రముఖ్ పింగిళి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ నూనావత్ రమేశ్ అన్నారు. సోమవారం ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా శివాజీ యువసేన ఆధ్వర్యంలో మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రధాన కూడలి వద్ద శివాజీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మురళి, వంశీ, రాజు, శివ, మనోజ్, శాంతివర్ధన్, అఖిల్, సాయి, నిఖిల్, వంశీ, మహేశ్, ప్రణయ్, శ్యాం, సురేశ్, వెంకటేశ్, అక్షయ్, సంతోష్ పాల్గొన్నారు.

**పెద్దవంగరలో..**

పెద్దవంగర: ఛత్రపతి శివాజీ జీవిత చరిత్రను యువత ఆదర్శంగా తీసుకోవాలని భజరంగ్ దళ్, విశ్వహిందూ పరిషత్ సంఘం మండల నాయకుడు కొయ్యాడి ముఖేశ్‌గౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో భజరంగ్ దళ్, విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో శివాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మహేంద్రాచారి, యాకన్న, సోమేశ్వరాచారి, వినోద్‌గౌడ్, శ్యాంగౌడ్, ముఖేశ్, సాగర్, సుదీర్, రాకేశ్, వికాస్, మల్లేశ్, మహేశ్, భాస్కర్ పాల్గొన్నారు.



గూడూరు : శివాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న యువత



శంకర్, జ్యోతి దంపతులను సత్కరిస్తున్న ప్రతినిధులు

## ధ్యానంతో మానసిక ప్రశాంతత

తొర్రూరు, ఫిబ్రవరి 19: నేటి యాంత్రిక జీవన విధానంలో అందరూ నిరాశతో సతమతమవుతున్నారని, ఇలాంటి సమయంలో మానసిక ప్రశాంతతను కలిగించేందుకు బ్రహ్మకుమారి శాఖలు రాజయోగ మెడిటేషన్‌ను నేర్పిస్తూ సేవలందిస్తున్నాయని వరంగల్ సబ్ జోన్ డైరెక్టర్ బ్రహ్మకుమారి సవిత తెలిపారు. డివిజన్ కేంద్రంలోని చింతలపల్లి రహదారిలో సోమవారం బ్రహ్మకుమారి సంస్థ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన భవనాన్ని ఆమె ప్రారంభించారు. బోనగిరి శంకర్ బ్రహ్మకుమారి సంస్థకు రూ.10 లక్షల విలువైన స్థలాన్ని విరాళంగా అందజేసి ఆదర్శంగా నిలిచాడు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జీ సురేందర్‌రెడ్డి, కౌన్సిలర్ బీ రాము, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు మచ్చ సురేశ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ పాల్గొన్నారు. అనంతరం స్థల దాత బోనగిరి శంకర్–జ్యోతి దంపతులను సన్మానించారు.

## మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్

తొర్రూరు, ఫిబ్రవరి 19: భౌతిక, జీవశాస్త్ర టీచర్స్ ఫోరం సంయుక్త ఆధ్వర్యంలో మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ సోమవారం నిర్వహించారు. మండలంలోని కంఠాయపాలెం జడ్పీహెచ్‌ఎస్‌లో జరిగిన ఈ టెస్ట్‌లో కంఠాయపాలెం పాఠశాల విద్యార్థులు జీ సుప్రియ (9వ తరగతి), ఎండీ రషీద్ (7వ తగరతి) ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించి జిల్లా స్థాయికి ఎంపికయ్యారని హెచ్‌ఎం ప్రభాకర్ తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలు

గార్ల, ఫిబ్రవరి 19 : రోడ్డు ప్రమాదంలో నలుగురికి తీవ్ర గాయాలైన ఘటన ఆదివారం అర్ధరాత్రి సరివాగు బ్రిడ్జి వద్ద జరిగింది. ఎస్సై జిన్నత్‌కుమార్ కథనం ప్రకారం.. మండలంలోని పెద్ద కిష్టాపురం గ్రామానికి చెందిన గంగావతి సూరిబాబు అదే గ్రామానికి చెందిన గుగ్లో, దుంబులు బైకుపై పెద్దకిష్టాపురం నుంచి గార్ల వైపు, అంజనాపురానికి చెందిన గుగులోత్ కోటేశ్, బానోత్ శివాజీ మరో బైక్‌పై గార్ల నుంచి సత్యనారాయణపురం వైపు వెళ్తున్నారు. ఇద్దరి బైక్‌లు చలివాగు వద్ద ఎదురెదురుగా ఢీ కొనడంతో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వారిని 108 వాహనంలో మహబూబాబాద్ ఏరియా వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## మూడు కొలువులు సాధించిన యాకూబ్



నర్సింహులపేట, ఫిబ్రవరి 19 : కష్టపడి చదివితే విజయం దానంతటదే వరిస్తుందనడానికి నర్సింహులపేట మండలం వంతడపుల గ్రామానికి చెందిన బానోత్ యాకూబ్ నాయకే ఉదాహరణ. యాకూబ్‌నాయక్ ఏకంగా మూడు ఉద్యోగాలు సాధించాడు. గురుకుల జూనియర్ లెక్చరర్, పీజీటీ, టీజీటీ ఇంగ్లిష్ ఎస్టీ కేటగిరీలో స్టేట్ ర్యాంకు సాధించాడు. నిరుపేద కుటుంబానికి చెందిన యాకూబ్‌నాయక్ తండ్రి 2013లో ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్నాడు. వ్యవసాయం చేస్తూ కష్టపడి చదివి మూడు ఉద్యోగాలు సాధించిన యాకూబ్‌నాయక్‌ను పలువురు అభినందిస్తున్నారు.

## వ్యవసాయ మార్కెట్‌లో చోరీ కలకలం

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 19 : మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్‌లో సోమవారం మధ్యాహ్నం చోరీ కలకలం రేపింది. రైతుల కథనం ప్రకారం.. మూడు రోజుల క్రితం ఓ రైతు మిర్చి బస్తాలను మార్కెట్‌కు తీసుకొచ్చాడు. మధ్యాహ్న సమయంలో గుర్తు తెలియని వ్యక్తి మిర్చి బస్తాను ఎత్తుకెళ్లేందుకు ప్రయత్నించగా, పక్కనే ఉన్న రైతులు గమనించి దేహశుద్ధి చేసినట్లు సమాచారం. చోరీ ఘటనపై వ్యవసాయ మార్కెట్ కార్యదర్శిని ఫోన్ ద్వారా సంప్రదించగా స్పందించలేదు.

## తాటిచెట్టుపై విద్యుత్ షాక్

**గీతా కార్మికుడికి గాయాలు**

చిన్నగూడూరు, ఫిబ్రవరి19 : తాటిచెట్టు ఎక్కి కల్లు గీస్తున్న గీత కార్మికుడికి గాయాలైన ఘటన సోమవారం మండలంలో జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. జయ్యారం గ్రామానికి చెందిన గునిగంటి వీరన్న ఉపాధి కోసం హైదరాబాద్ శివారులో తాటిచెట్లు ఎక్కుతున్నాడు. సోమవారం తాటిచెట్టు ఎక్కగా, తాటి కమ్మల పక్కనే ఉన్న కరెంట్ వైర్లకు తగలడంతో షార్ట్ సర్క్యూట్ గురయ్యాడు. తోటి గీత కార్మికులు గుర్తించి విద్యుత్ సరఫరాను నిలిపివేయించి, జేసీబీ సాయంతో కిందికి దించారు. తీవ్ర గాయాలవడంతో దవాఖానకు తరలించారు. వీరన్న కుటుంబాన్ని ఆదుకోవాలని గీత కార్మిక సంఘం నాయకులు ప్రభుత్వాన్ని కోరారు.

## బాధ్యతలు స్వీకరించిన ఎస్సై దిలీప్



కొత్తగూడ, ఫిబ్రవరి 19: కొత్తగూడ మండల పోలీస్‌స్టేషన్‌లో నూతన ఎస్సైగా దిలీప్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు పోలీస్ సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## కనుల పండవగా కల్యాణం

డోర్నకల్, ఫిబ్రవరి 19 : వేంకటేశ్వరస్వామి ఆలయ 17వ బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి స్వామి వారి కల్యాణం కనుల పండవగా జరిగింది. ఆలయ ప్రధాన అర్చకులు వేద మంత్రోచ్ఛరణాల మధ్య స్వామి వారి కల్యాణ వైభవంగా జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో భక్తులు కల్యాణం వీక్షించి తరించిపోయారు.

## ఘనంగా స్వయం పాలన

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 19 : మండలంలోని మాధవాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం స్వయం పాలనా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. డీఈవోగా జశ్వంత్, హెచ్‌ఎంగా భార్గవి, పీఈటీగా యశ్వంత్ వ్యవహరించారు. ప్రతిభ చూపిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. హెచ్‌ఎం సంకా భద్రీనారాయణ, స్నేహలత, సుజా త, సౌభాగ్య, దుర్గయ్య, నాగరాణి పాల్గొన్నారు.

**నర్సింహులపేటలో..**

నర్సింహులపేట: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం స్వయం పాలన దినోత్సవాన్ని నిర్వహించారు. హెచ్‌ఎంగా కే కేజీయా, డీఈవో జీ దివ్య, 32మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పీజీహెచ్ బీ రామ్మోహన్‌రావు, వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పెరిగిన పత్తి ధర

కేసముద్రం, ఫిబ్రవరి 19 : కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌లో సోమవారం పత్తి ధర పెరిగింది. మార్కెట్‌కు 466 బస్తాలు విక్రయానికి రాగా క్వింటాలుకు గరిష్ఠంగా రూ.7139, కనిష్ఠంగా రూ.6,602 ధర పలికింది. మూడు నెలల క్రితం ప్రభుత్వ రంగ సంస్థ క్వింటాలుకు రూ.7,020 చొప్పున కొనుగోలు చేసింది. నాణ్యమైన పత్తి రావడంలేదని భావించిన సీసీఐ అధికారులు నెల రోజుల నుంచి క్వింటాలుకు రూ.100 తగ్గించి రూ.6,920 చొప్పున ఖరీదు చేశారు. అయితే ఈ నెల 15 నుంచి సీసీఐ పత్తి కొనుగోళ్లను బంద్ చేసింది.

## విద్యార్థినుల మరణాలపై దర్యాప్తు చేయించాలి

తొర్రూరు, ఫిబ్రవరి 19 : గురుకుల విద్యార్థినుల మరణాలపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని విద్యార్థి నిరుద్యోగ జేఏసీ జిల్లా చైర్మన్ పంతం విజయేందర్ అన్నారు. తొర్రూరులో సోమవారం ఆయన మాట్లాడుతూ.. సూర్యాపేట గురుకులంలో అస్మిత అనే విద్యార్థిని బలవన్మరణానికి పాల్పడిన సంగతి తెలిసిందేనన్నారు. ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించి సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెలిశాల శ్యామ్, ఉపాధ్యక్షుడు పంతం సురేందర్, రాజు, సురేశ్, నరేశ్ పాల్గొన్నారు.

## వైద్యులు నిత్యం అందుబాటులో ఉండాలి



వైద్యాధికారితో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో అంబరీశ్

నెల్లికుదురు, ఫిబ్రవరి 19 : ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు వైద్యులు నిత్యం అందుబాటులో ఉండాలని డీఎంహెచ్‌వో అంబరీశ్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పీహెచ్‌సీ నిర్వహణ రికార్డులు, హాజరు పట్టికలను పరిశీలించారు. అనంతరం డీఎంహెచ్‌వో మాట్లాడుతూ.. ప్రభుత్వ దవాఖానల్లోనే నాణ్యమైన వైద్యం అందుబాటులో ఉంటుందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండల వైద్యాధికారి వంశీకృష్ణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## బయ్యారంలో కూంబింగ్ నిలిపివేయాలి

**కొండన్నను వెంటనే కోర్టులో హాజరుపర్చాలి**

కొత్తగూడ, ఫిబ్రవరి 19: బయ్యారం అటవీ ప్రాంతంలో పోలీసుల కూంబింగ్‌ను తక్షణమే నిలిపివేయాలని న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా నాయకుడు బూర్క వెంకటయ్య కోరారు. కొత్తగూడ మండల కేంద్రంలోని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకుడు పాలడుగు కృష్ణ స్మారక భవనంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం ఇటీవల మహబూబాబాద్ జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో తరచూ కూంబింగ్‌లు నిర్వహిస్తున్నదన్నారు. సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ దళ సభ్యుడు కొండన్నను అరెస్టు చేశారని, వెంటనే పోలీసులు కోర్టులో హాజరుపర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకురాలు ఆగబోయిన నర్సక్క, పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీశైలం, నాయకులు యాదగిరి, యుగేందర్, దేవులపల్లి మంగన్న, పోతుగంటి లక్ష్మయ్య, వెంకన్న, నారాయణరెడ్డి, పిన్నింటి రాంచంద్రు, రమ, గోగ్గల రాంబాబు పాల్గొన్నారు.

## సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో విద్యార్థుల ప్రతిభ




విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

కురవి(సీరోలు), ఫిబ్రవరి 19 : సీరోలు మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్టులో కొత్తూరు(సీ)విద్యార్థులు ప్రతిభ కనబరిచి ప్రథమ, తృతీయ స్థానాలను దక్కించుకున్నట్లు పాఠశాల హెచ్‌ఎం ఇస్లావత్ లచ్చిరాంనాయక్ తెలిపారు. విద్యార్థులు కొత్త జస్వంత్, సత్తి మేఘశ్యామ్‌ను సోమవారం పాఠశాలలో అభినందించారు. హెచ్‌ఎం మాట్లాడుతూ.. విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలని, కష్టపడి చదివితే మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. పదో తరగతి పరీక్షల్లో జిల్లా స్థాయిలో మంచి మార్కులు తెచ్చుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు సుగుణాకర్, జీ భద్రు, రవికుమార్, వెంకటాచలం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

చిన్నగూడూరు, ఫిబ్రవరి19 : మండల కేంద్రానికి చెందిన కొర్ని వెంకన్న నాలుగు రోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వెంకటలక్ష్మి రైస్‌మిల్ యజమాని బొడ్డేటి ఈశ్వర్‌రావు సోమవారం మృతుడి కుటుంబానికి 50కిలోల బియ్యం, ఇతర సామగ్రి అందజేశాడు. ఈ కార్యక్రమంలో వెంకన్న, శివయ్య, రసీద్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



బియ్యం అందిస్తున్న ఈశ్వర్‌రావు